శీఘ్రవేగంతో దూసుకుపోతూంది సూపర్ డీలక్స్. విసురుగా వీస్తున్న గాలి గిలిగింతలు పెడుతూ ఎండని మరిపిస్తూంది. కిటికీ పక్కసీటు కంఫర్ట్‌బుల్‌గా హాయి గొలుపుతూంది. అయినా, ఆలోచనలతో విండిన మనసు ఆవేమీ పట్టించుకోనీయకుండా, గజిబిజిగా చికాకు పుట్టిస్తూంది.

నిజానికి ఈ ప్రయాణం ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్నది. అన్నాళ్ళ కోరికా తీరనున్నందుకు మనసు ఆనందంతో ఉరకలూ, పరుగులూ వేస్తూ ఉండవలసింది. దాదాపు మూడేళ్ళ తరవాత కలుసుకోబోతున్నాను మధుని. పైగా వాడిప్పుడు బ్రహ్మచారికూడా కాడు. ఫామిలీతో సహా ఆతిథ్య మివ్వబోతున్న పెద్దమనిషైన గృహస్థు! వాడి పెళ్ళయాక ఇంతవరకూ నేను వాడిని చూడలేదు. ఇక వాడి శ్రీమతి గురించి చెప్పేదేముంది? వాడి కాపురం చూడాలని ఎంతో తహతహగా ఉంది.

నిన్న సాయంత్రం మధుసూదనం వాళ్ళ ఇంటికి వెళ్ళేదాకా నా మనఃస్థితి అంత ఉత్సాహంగానూ ఉంది. కానీ, అక్కడే నా మనసులో విషబిందువు పడింది! ఉత్సాహమంతా ఆవేదనగా మారిపోయింది.

మధుసూదనం తల్లిదండ్రుల మాటలు. . . ఆ మాటలే నాలో ఆ బాధ మిగిల్చి పోయాయి.

కలకత్తా నించి ఇంటికి వచ్చి రెండు రోజులే అయింది. అంత లాంగ్ జర్నీ చేసీ, వెంటనే మళ్ళీ హైదరాబాదు—మధు దగ్గరకు—బయలుదేరటానికి ఆ మాటలే కారణం! ఆ మాటల్లోని నిజాన్ని (బహుశః అవి నిజాలే అయివుండాలి. కారణం అవి తమ ఏకైక పుత్రుడి గురించి, ప్రేమగా పెంచుకున్న తల్లిదండ్రులు చెప్పుకున్న మాటలు. . . కాబట్టి ఆ నైజం వెనక గల కారణాల్ని) వీలయినంత వెంటనే తెలుసుకు తీరాలన్న పట్టుదలే కారణం!

చిన్నప్పటినించీ మధుసూదనం, నేనూ ఒక జట్టుగా పెరిగాం. మా ఇద్దరి ఇళ్ళుకూడా పక్క పక్క వీధుల్లోనే ఉండేవి.

బాల్యంనుంచీకూడా మధుసూదనం 'మంచి బాలుడు' గానే పెరిగాడు. నేనంతా ఏవో చిన్నతనపు సరదాల కొద్దీ చెయ్యకూడని చిలిపి చేష్టలు చేసి, అమ్మా నాన్నల చేత తన్నులు తింటూనే ఉండేవాళ్ళం. కానీ, వాడు మాత్రం ఏనాడూ వాళ్ళ నాన్న చేతిలోగానీ, వాళ్ళమ్మ చేతిలో గానీ చివాట్లుకూడా తిన్న గుర్తు లేదు! ఎప్పుడూ బుద్ధిగా చదువూ, బడీ, కొంపా, పనీ అంటూ అదే పరిధిలో తిరుగుతుండేవాడు.

> భావానికి కట్టుబెట్టే బట్ట భాష.
>
> —జాన్సన్
>
> ఆనందం మనకు రెక్కలిస్తుంది; దుఃఖం తిరిమి కొట్టుతుంది.
>
> —రిక్టర్

కాలేజీలో చేరి హాస్టలుకి వెళ్ళిపోయినా, వాడి పద్ధతి చెడ్డ అలవాట్లు తప్పేవి కావు. నెలకి నూటపాతికన్నా లేనిదే నాకు గడిచేది కాదు! జన్మానికి కొక్క సినిమా అయినా చూడని, సిగరెట్లు కాల్చని మధుసూదనం నెలకి వంద కన్నా అవసరం లేకుండా గడిపేసేవాడు! 'వాడికి వందకూడా ఖర్చు కానిదే, నీకు నూటపాతికకూడా ఎందుకు చాలవురా?' అంటూ చివాట్లు తగిలేవి మా నాన్నగారి దగ్గర్నుంచి.

అమ్మా, నాన్నల మీద అంత భయభక్తులున్న మధుసూదన మంటే మా అమ్మకీ, నాన్నగారికీకూడా అదోలాటి అభిమానం ఉండేది. ప్రతిదానికీ నన్ను వాడితో పోల్చి చివాట్లు పెడుతుండేవాళ్ళు.

నాన్న సంపాదించి పంపే డబ్బుని నేను జల్సాగా తగలేస్తుంటే, వాడు డబ్బు లేకపోయినా వాళ్ళ నాన్న చేత అప్పు చేయించి అతి జాగ్రత్తగా ఖర్చు పెట్టేవాడు!

మధుసూదనాన్ని కన్న భాగ్యానికి వాళ్ళమ్మా, నాన్నకూడా ఎంతో గర్వించేవాళ్ళన్న విషయంకూడా సూటిగా వాళ్ళు అనకపోయినా, వాళ్ళ మాటల్లో తెలుస్తూనే ఉండేది.

అలాటి మధుసూదనాన్ని గురించా నిన్న వాళ్ళమ్మ అంత మాటంది? నిజంగా మధు మారిపోయాడా? సాధ్యమా ఇది?

"అద్దాలనాడు బిడ్డలుగానీ, గడ్డాలనాడు బిడ్డలా, నాయనా? ఈ వేళటిదాకా ఇలా ఉన్నావు గానీ, రేపు పెళ్ళయితే నీకు మాత్రం ఇంకా మీ అమ్మా, నాన్నా గుర్తుంటారా?" అంది దాని.

"సరేలేవే! అందరూ మన వాడిలాగా అప్రయోజకులే ఉంటారా ఏమిటి? నా మాటి కాదంటను, ఆ సంగతేమీ వాడు పెట్టుకోకుండిఁ ఎవరో . . ." గిరయినన్నారు వాళ్ళ నాన్న.

నాకు నిజంగా మతి పోయింది.

"ఏమిటి, పిన్నీ, మీరన్నది? మన మధు మారిపోయాడా? మీ మాట వినసంత పెద్దవాడై పోయాడా?"

"కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది, బాబూ! అయినా, నీ క్కాక మరెవరికి చెప్పుకుంటామురే మేం మాత్రం. . ." అంటూ మొదలెట్టిందావిడ.

"పెళ్ళి కాకముందు దాకా ఎంత ఆప్యాయంగా ఉండేవాడు బిడ్డ! నెలనెలా ఇంతని పంపేవాడు! అమ్మనీ, అయ్యనీ చూసేవాడు! పండక్కీ, పబ్బానికీ వస్తూ ఉండేవాడు!

అలాటిది, పెళ్ళాం కాపురానికి వెళ్ళింది. అంతే! ఇక చూడు—ఓ పండగ లేదు, ఓ పబ్బం లేదు. ఓ మంచి లేదు, ఓ చెడు లేదు.

రెండేళ్ళనుంచీ ఒక్కనాడైనా ఇటు రానూ లేదు, సయాపైసా పంపనూ లేదు! పది రోజుల కోసారి ఉత్తరం ముక్క మాత్రం రాస్తాడు పెద్ద ప్రేమ ఒలికిపోతున్న వాడిలా! అందుకూ జవాబు రాయరు ఈయన. . ."

"ఏం, ఎందుకు రాయాలేం? వాడంత బాధ్యతల్ని కాదనుకుని పోయాక, నేను మాత్రం ఎందుకు వెంటబడాలీ అంట?

అలాటి అప్రయోజకుడి కోసం బాధ మాత్రం ఎందుకు?

చూడు, బాబూ, నీకు తెలుసు—వాడి కాలేజీ రోజుల్లో మూడు వేలు అప్పు చేశానయ్యా. మూడు వేలు! ఎవడి కోసమంటావు? ఏం చేశానంటావు? వాడి చదువు కోసం కాదూ? వాడో కొలువు కుదురుకుంటే తీర్చి పారేస్తాడని కాదూ?

మళ్ళీ వాడి పెళ్ళికి? మరో రెండు వేలు! అయిదు వేల అప్పు ఎలా తీర్చమంటావు, చెప్పు? నన్ను కోసినా నాలుగు డబ్బులు రాలవే, ఏం పెట్టి తీర్చను? నెలకి అయిదు వందల రాళ్ళు కళ్ళ జూస్తున్నాడు వాడు! అంతా వాడి ఖర్చుకేనా? అమ్మా, నాన్నా చచ్చారా?. . ."

"మీ రంత మాట అనకండి. . ." అడ్డు తగిలాను.

"నీకు తెలియదు, బాబూ, నా కడుపు మంట! చెప్పుకోనీ! కొడుకులా పెరిగావు! పెళ్ళి కాకముందు ప్రతి నెలా పువ్వుల్లో పెట్టి పంపేవాడు — రెండు పంటలో, మూడు పంటలో— ఎంత వీలయితే అంత! సరిగ్గా ఆ కోడలు పిల్ల కాపురాని కెళ్ళడమే మొదలు! కొత్త కాపురమని ఒక నెల మానా, రెండు నెలలు చూశా!

ఏళ్ళు గడుస్తున్నా, ఒక్క పైసపంపలేదంటే ఏమనుకోవాలి? ఓ పండక్కి రాడు, ఓ పబ్బానికి రాడు. ఏమయిందని, చెప్పు?

ఏం మందు పెట్టిందో ఆ మహాతల్లి, మా క్కాకుండా పోయాడు వాడు. . ."

కంటనీటితో కళ్ళు అద్దుకొంటున్న ఆ వృద్ధురాల్ని చూస్తుంటే కడుపు తరుక్కుపోయింది నాకు. ఏమని ఓదార్చను?

ఏ తండ్రి బాధ పడడు, కన్న కొడుకు అలా మారిపోతే?

ఇంతకీ ఏమిటి కారణం మధులోని మార్పుకి? అతడి భార్యే ఇంతకీ కారణమా? ఆడవాళ్ళు నిజంగానే అంతకి తగుదురా? గంగిగోవులాటివాణ్ణి అంతలా మార్చేసిందా!

ఇందుకు వాణ్ణి నే నిప్పుడు నిందిస్తే సంజాయిషీ ఏం చెప్పుకుంటాడు?

"మీరూరుకోండి, బాబాయ్! పండి విషయమంతా నేను తేలుస్తాను. చిన్నతనమంతా సుఖా లనుభవించేసి, ఈ వయసులో మిమ్మల్ని వదిలేసి, తనకి రెక్కలొచ్చాయి కదా అని వాడు వెళ్ళిపోయినా, చూస్తూ కూర్చోవటానికి మేమేం గాజులు తొడుక్కులేం!

నేను రేపే వెళ్ళి వాడితో మాట్లాడతాను. నాలుగూ అడిగేస్తాను. మీ మాటెలా వినడో, డబ్బెందుకు పంపడో కనుక్కుని మరీ వస్తాను. మీ రేం దిగులు పెట్టుకోకండి."

ధైర్యం చెపుతూ అన్నానే గానీ, నాకూ మనసులో జంకుగానే ఉంది. అంతలా ఆరాధించిన అమ్మ, నాన్నల్నే కాదన్నవాడు ఆఫ్టరాల్ నా స్నేహానికి మాత్రం విలువ ఉంచుతా డనేమిటి నమ్మకం?

"డబ్బు మాటెలా ఉన్నా, ఒక్కసారి కనిపించి అయినా వెళ్ళమని చెప్పు, బాబూ, నీకు పుణ్యముంటుంది" అంది వాళ్ళమ్మ.

"అలాగే, పిన్నీ, తప్పకుండా!" అంటూ వచ్చేశాను.

వస్తూనే, ఈ వేళటి మధ్యాహ్నానికి చేరుకునే సూపర్ డీలక్స్‌లో టికెట్ రిజర్వ్ చేసుకున్నాను.

* * *

హైదరాబాదులో మధుసూదనం ఇల్లు కనుక్కోవటం అంత కష్టం కాలేదు గానీ, ఆ ఇంటిని మధు ఉంటున్న ఇల్లుగా అంగీకరించటమే కాస్త కష్టం అనిపించింది.

అయిదు వందల జీతాన్ని తమ స్వంతానికే వాడుకుంటున్నాడంటే, మధు ఏదో మంచి పోర్షన్లో దర్జాగా వెలిగిస్తున్నాడనుకున్నాను గానీ, ఇలా ఊరికి దూరంగా, రెండు గదుల పోర్షన్లో ఉంటున్నా డనుకోలేదు.

నన్ను చూడగానే ఏదో పెన్నిధి దొరికిన వాడిలా సంతోషపడ్డాడు మధు. అవును, వాడి తల్లితండ్రుల్ని కలుసుకోకుండా



**- పి. వి. ఆర్. శివకుమార్**

వరావరి వచ్చి ఉంటే నేనూ అలాగే ఫీలయి ఉండేవాణ్ణి! ఇప్పుడు మాత్రం ఎందుకో సంతోషించలేకపోయాను!

''పద్మా, వీడేనే మా వేణు! నా ఆరో ప్రాణమని చెప్పానుగా! కుకత్తా!'' వాడి భార్యకి ఇంట్రొడ్యూస్ చేశాడు.

''నమస్కారమండీ! ఎప్పుడూ మీ గురించే చెపుతూ ఉంటా రాయన. తరుచుగా రాసుకోని ఉత్తరాలే కాదు, తప్పకుండా వచ్చే మిత్ర్యవైనా సరే, మా ఇద్దర్నీ విడదియ్యలేదు, పద్మా! అంటుంటారు— నే నెప్పుడైనా తరుచు ఉత్తరాలైనా రాసుకోరేమండీ ఇంత మంచి మిత్రులు? అంటే!

ఈ వేళ మిమ్మల్ని కలుసుకోవటం చాలా ఆనందంగా ఉంది!''

గబగబ మాట్లాడేసిం దామె.

సరిగ్గా పిడి పెళ్ళయినప్పుడే స్టేట్స్‌లో ఉన్నా న్నేను కంపెనీ తరఫున ట్రెయినింగ్‌లో. అందుకే ఆమెని ఇంతవరకూ చూడటం పడలేదు.

ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ ది బెస్ట్ ఇంప్రెషన్ అంటారు. ఆమెని కేవలం సాధారణం తల్లి తండ్రుల్ని కలుసుకోకుండా చూసి ఉంటే ఏమనిపించేదో గానీ, ఇప్పుడు మాత్రం ఆ మాట చూరవా, ఆ చెపుతున్న తీరూ ఆమె మధూనే కాదు, ఇంకెంతటి వాణ్ణయినా తన ప్రభావానికి లోను చేయగల జగజ్జాణ అనిపించింది. కొద్దిగా అసహ్యం వేసిందని చెప్పటానికి కూడా జంకను నేను.

ప్రేమించి చేసుకున్న పెళ్ళిళ్ళయితే, అయినవాళ్ళకి కాకుండా పోతారంటారు పెద్దలు. మరి తల్లితండ్రులు ఏరి, కోరి తెచ్చిన సంబంధం ఇది! ఏమయింది మధుసూదనం పని?

పైకి మాత్రం ఏం తేలదేదు నేను.

సాయంత్రం దాకా మామూలు కబుర్లతో గడిచిపోయింది. సాయంత్రం బీచ్‌కి వెళ్ళటం కదిపి బయలుదేరాం. అలా తిరిగి తిరిగి, చివరికి ట్యాంక్‌బండ్ మీదికి చేరుకున్నాం. హుస్సేన్‌సాగర్లో మునిగి పోతున్న సూర్యుడు లోకాన్ని చీకట్ల పాలు చేస్తున్నాడు. అప్పుడే వెలిగిన నియాన్ దీపాలు అభయ మిచ్చే వ్యర్థ ప్రయత్నాల్ని ప్రారంభించాయి.

ఇద్దరం కొంత దూరం నడిచి ఓ సిమెంటు బెంచిమీద కూలబడ్డాము.

ఇక ఆగదలుచుకోలేదు నేను. అయితే, ఎలా మొదుపెట్టాలా అని ఆలోచిస్తున్నాను.

''నాన్నని కలుసుకు వచ్చావురా?''

ఆలోచనల్ని కదుపుతూ వాడు వేసిన ప్రశ్నకి ఉలిక్కిపడటం నా వంతే అయింది. అసాధ్యుడు మధుసూదనం. గమనించాడు నా తత్తరపాటు.

''తెలుసు. నువ్వలా తడబడతావని తెలుసు. నువ్వడగదల్చుకున్న సంశయమున్న ప్రశ్నలూ తెలుసు!'' గంభీరంగా అన్నాడు మధు.

నాకు ఉక్రోషం లాంటి కోపం వచ్చింది.

''తెలుసురా! నీ కన్నీ తెలుసు. తెలిసీ గోతిలోకి దిగి, నమ్ముకున్న వాళ్ళని ముంచుతున్నావు కదూ!'' అంత కరుకుగా వాడితో నా జీవితంలో మాట్లాడి ఎరగను.

''వేణూ! . . .'' కదిలిపోయినట్లుగా ఉం దతడి గొంతు. ''న్నువ్వూ... నువ్వూ . . . నమ్మావా నే నం మారిపోయా నంటే? నే నింకా నువ్వు నమ్మను

కున్నాను. కనీసం నా సమాధానం వినేవరకైనా నా మీద నమ్మకం నిలుపుకుంటావనుకున్నాను! కానీ, నువ్వూ మా నాన్ననే విశ్వసించావన్నమాట!"

కొద్దిగా చలించాను నేను, అతడి గొంతులోని తడికి.

"కాదు, మధూ! అమ్మ మాటలు విన్నాక ఊరుకోవటం నా చేత కాలేదు. అందుకే అలా అన్నాను."

"అవున్లేరా! ఎవరైనా అమ్మ మాటలే విశ్వసిస్తారు గానీ, నే నెందుకు ఇలా ప్రవర్తిస్తున్నానూ అని ఆలోచించే అవసరం వాళ్ళ కేముంది?"

వాడి నిష్ఠూరంతో మళ్ళీ కరడు గట్టింది నా హృదయం.

"ఎవరి మాటల్లో నిజం ఉంటే వాళ్ళనే నమ్ముతుందిరా లోకం. నేనూ అంతే! ప్రాణమిత్రుడివయినంత మాత్రాన నువ్వు తప్పుదారిన పోతున్నా, గుడ్డిగా నిన్నే సమర్థించమంటే నా వల్ల కాదు.

లేకపోతే, ఎందుకురా నువ్వు ఇంతలా మారిపోయింది? ఎందుకు అమ్మనీ, నాన్ననీ అంత నిర్లక్ష్యం చేస్తూంది?

ఏ పాటి ఆస్తి ఉంది మా నాన్నకి? ఎవడి కోసం చేశాడు ఆయన ఆ అప్పులు? ఎలా తీరతాయి అవి? ఏం పెట్టి చెయ్యాలి రేపు నీ చెల్లెలి పెళ్ళి?

ఏమాత్రం బాధ్యతల్ని గుర్తించి ప్రవర్తించేవాడైనా, ఇంత నిర్లక్ష్యంగా వాళ్ళ ఊసే పట్టించుకోకుండా ఉండగలడా? నువ్వయినా పెళ్ళి కాకముందు అలా తిరగ్గలిగావా? ఈ వే ళింత మార్పు నీలో ఎందుకొచ్చింది?

ఎందుకైనా రానీ, అది మంచి కొచ్చింది మాత్రం కాదని నే నంటాను. ఏం చెప్పి ఖండించగలవురా నన్ను? పైగా నిష్ఠూరా లొకటా?"

ఆవేశంగా వాగేశాను. ముఖం వేడెక్కిపోయింది. ఎర్రబారిందేమోకూడా! అంతా విని, వేదాంతిలా ఓ వెర్రినవ్వు నవ్వాడు మధు.

"అనరా! అను. మన ఊరి నుంచి ఎవరొచ్చినా నన్ను కలుసుకుంటూనూ ఉన్నారు. ఇలా ఇంత సూటిగా కాకపోయినా, ఇదే అర్థం వచ్చేలా ఏదో ఒకటి అని పోతూనూ ఉన్నారు. కాకపోతే వాళ్ళెవరికీ నేను నోరెత్తి జవాబైనా ఇవ్వలేదు. ఆ అవసరం నాకు లేకపోయింది.

ఈ వేళ నీకుమాత్రం అన్నీ వివరంగా చెప్పుకోవాలన్న తపన ఉంది. ఆ అవసరమూ ఉంది."

మౌనంగా వింటూ, జేబులోంచి సిగరెట్ పెట్టె తీశాను. ఒకటి వెలిగించుకుని, పెట్టె వాడి ముందుకి తోశాను. తీసుకుని అంటించుకున్నాడు.

దాదాపు అయిదు నిమిషాలు నిశ్శబ్దంలో దొర్లిపోయాయి.

దూరంగా కొత్తగా నిర్మితమౌతున్న దేవాలయం ఊరి పవిత్రతనే పెంచుతుందో, పాపాలనే పెంచుతుందో అర్థం కాకుండా నిలబడి ఉంది! పక్కనే ప్రస్తుతం గోపురం లేని నౌబత్‌పహాడ్ కిరీటం కోల్పోయిన మహారాజులా బోసిపోతూంది. టాంక్ బండ్ మీద వాహనాల రొద పాశ్చాత్య సంగీతంలా గడబిడగా ఉంది.

మ్యూజిక్ మధ్యలో కొట్టిన బాంబ్‌లా గబుక్కున మొదలుపెట్టాడు మధు:

"నా చదువులకిగాను నాన్న మూడు వేలు అప్పు చేశారు, తెలుసా?"

ఆ ముక్క ఎందుకు చెపుతున్నాడో అర్థం కాలేదు. ఊ కొట్టాను.

"పద్మ కాపురానికి వచ్చిన నాటినించీ ఒక్క పైస కూడా ఇంటికి పంపలేదని నాన్న చెప్పారు కదూ?"

"మరి నువ్వు పంపావా?" వద్దనుకొంటున్నా నా గొంతులో వ్యంగ్యం ధ్వనించింది.

"పంపలేదు. కానీ, పెళ్ళికాక ముందంతా ఏడాది పొడుగునా నెలకి రెండు వందల పైగా పంపానే, ఆ డబ్బుతో ఎంత అప్పు తీరిందట?"

అవును. కనీసం రెండు వేలన్నా తీరి ఉండాలే!

"ఏ రెండు వేలన్నా తీరి ఉంటుంది." జవాబుగా అన్నాను.

"అదేరా నా బాధ! ఒక్క వెయ్యి గూడా తీరలేదు! ఏ నాలుగు వందలో కాబోలు, తీరిం దంటే!"

"అరె, అదేమిటి?" ఆశ్చర్యపోతూ అడిగాను.

"ఏం చెప్పన్రా! అది నా ఖర్మ! కలిగుండి కష్టాల బాధ అయినకీ, నలుగురిలో నానాళ్ళన రాత నాకూ ఉంటే అదంతే!" బాధగా అన్నాడు మధుసూదనం.

"వివరంగా చెప్పు, మధూ!" ఆత్రతగా అన్నాను.

"చిన్నప్పటినుంచీ కష్టాల్లోనే పెరిగాన్రా నేను. నీకూ తెలుసు.

హైస్కూలు రోజుల్నించీ బాధ్యతల బరువులు తెలుసు నాకు. అక్కయ్యల పెళ్ళిళ్ళు, వాటికోసం నాన్న చేసే అప్పులు, అవి తీర్చటానికి ఆయన పడే పాట్లు — అన్నీ స్వయంగా చూస్తూ ఉండేవాణ్ణి!

"అవన్నీ చూస్తూంటే నా కిండా అమాయకంగా ఆడుకుంటూ, హాయిగా మా అందరిలా బతికెయ్యాలనిపించేది కాదు.

ఎప్పుడెప్పుడు ఈ చదువులు పూర్తవుతాయా, ఎప్పుడెప్పుడు కష్టాల్ని పంచుకుందామా, అయన్ని సుఖాలిద్దామా అనిపించేది.

"ప్యాసు చదువు పూర్తికాగానే ఏదో ఒక ఉద్యోగం చూసుకుందా మనుకున్నాను. కానీ, ఆమాత్రపు చదువుకి ఏ రెండు వందల జీతమో తప్ప, రాదని తెలిసింది. అయితే, అది కాదు నా దారి!

మరో నాలుగు వేలు అప్పుచేస్తైనా సరే, గ్రాడ్యుయేట్‌ని కావాలి.

ఆ సాయంత్రం మా నాన్నని శతపోరి ఒప్పించాను. ఆయన అప్పుచేస్తే, నేను తీరుస్తానని ఒట్టు చెప్పాను.

ఆ తరవాత నీకూ తెలుసు. ఇద్దరం కాలేజీలో చేరాం.

ప్రతి ఏడూ కష్టపడ్డాను. ప్రతిగా ఫలితం దక్కించుకున్నాను. ఉద్యోగం దొరకటమూ అంత కష్టం కాలేదు — అదృష్టవశాత్తూ!

మొదటి నెల — రెండు వందలూ పంపుతూ ఉత్తరం రాశాను, వెంటనే అప్పు తీర్చటం ప్రారంభించమని.

నీ మొదటి జీతం, దానితో ఇంట్లో చెల్లాయికీ, మా అమ్మకీ, నాకూ గూడా బట్టలు కొనుక్కున్నాం అని రాశారు నాన్న.

సంతోషమూ, గర్వమూ కలిగాయి. నా మందమతికి నేనే తిట్టుకున్నాను — ఆ సలహా నేనే రాయనందుకు. అన్నట్టు — మొదటి నెల జీతం!

రెండో నెల సరిగ్గా ఉగాదుల నెల! ఆ డబ్బు కాస్తా పొలాలకే ఖర్చయిపోయిందిట! నిజమే, ఏడాది పొడుగునా మనల్ని పోషించవలసిన పొలాలు!

మూడో నెల తీర్చారు.

నాలుగో నెలలో అక్కయ్య పురిటికొచ్చింది. దానితో, ఆమె వెళ్ళేదాకా అయిదారు నెలలూ డబ్బు ఖర్చుకి అంతు లేకపోయిందట!

---

దేనిని మనం పూర్తిగా అర్థం చేసుకోలేమో దానినీ పొందలేము.

—గెరే

---

అయితేనేం? పండంటి మేనల్లుడు లభించాడని సంతోషించాను.

తరవాతి నెల వర్షానికి ఇంటి ప్రహరీ గోడ పడిపోయిందట! దానికి రిపేర్లు!

ఆ తరవాత చిన్నక్కనీ, బావగార్నీ ఏదో పండక్కి పిలిచారు.

మరో నెల మరోటి ... ఇంకో నెల ఇంకోటి! డబ్బు ఉండాలి తప్ప, ఖర్చులకేం కొదవ?

మొత్తానికి ఆ డబ్బులో నాలుగు వందలకన్నా అప్పు తీరలేదు.

ఏడాది పూర్తయింది. సెలవు పెట్టి ఇంటికెళ్ళాను. సంబంధాలొస్తున్నాయి, పెళ్ళి చేసేయాలని మొదలుపెట్టారు.

అప్పు తీరుద్దామని నేను కూడబెట్టి పట్టుకెళ్ళిన అయిదువందలూ పెళ్ళిచూపులకి తిరగటానికే ఖర్చు చేసేశారు.

ఏం మాట్లాడను?

'ఇదేమిటి, నాన్నా? ఏడాది దాటుతోంది. అప్పు తీరటం లేదు' అన్నాను.

'పర్లేదోయ్, వాడి అప్పు. ఎంతలోకి తీరుతుంది?' అన్నారు.

'ఇప్పుడే పెళ్ళొద్దు, నాన్నా! ముందు అప్పు చెల్లించాలి ...' నా మాట పూర్తికాక ముందే తాడెత్తు లేచా రాయన.

'ఏమిట్రా ఆ మాటలు? అక్కడికి నీకే బాధ్యతలు తెలుసు, మాకు తెలియవనా నీ ఉద్దేశ్యం?

నే బ్రతికున్నంతవరకూ ఈ డబ్బు గొడవలు నీ కొద్దు. ఆ ఎంపేదేదో నాకు పంపేయ్. నే చూసుకుంటాను నా పాట్లేవో!

మా నాన్నమ్మ చిన్నక్కకి బట్టలు పెట్టినప్పుడూ ఇలాగే అమ్మదగ్గ రేదో నసిగావు!

నా తంటాలేవో నే పడి నా అప్పు తీర్చుకుంటాను తప్ప, నీ మీద పడేసి చావన్లే!' అన్నారు.

'కనీసం కొన్నాళ్ళపాటు నా పెళ్ళి వాయిదా వెయ్యరాదా?' అని అడిగాను.

'ఏం? పెళ్ళిచేసుకుంటే నిన్నూ, మీ ఆవిడనీ పోషించకు తింటావని భయమా? ఆ భయమేం అక్కర్లేదు. నా పాట్లు నాకు తెలుసుగానీ, నువ్వేం మాకోసం పెళ్ళి మానుకుని త్యాగాలు చెయ్యద్దులే!' అన్నారు.


ఎంత బాధనిపిస్తుంది అలాంటి మాటలు వింటే!

వడ్డీ గిట్టుబాటవుతుందని ఇచ్చిన వాడు తొందర పెట్టడు. తొందర లేదు కదా అని నాన్న తీర్చరు. ఇలా ఎంతకాలం?

ఉద్యోగం వచ్చేదాకా ఉద్యోగం రాగానే అప్పు తీర్చండే నిద్రపోవద్దన్న నాన్న ఇప్పు డిలా ఎందుకు తాత్సారం చేస్తున్నట్టు?

ఉన్న అప్పు తీర్చుకోకుండా, మళ్ళీ అప్పులూ, పెళ్ళీ ఏమిటి? అదే అమ్మతో అంటే — 'అప్పులూ, ఖర్చులూ జీవితాంతమూ ఉండేవే! వాటికోసం వయసులో జరగవలసిన ముచ్చట్లని వాయిదా వేసుకుంటామా?' అంటుంది. ఏం చెప్పను ఆవిడ చాదస్తానికి జవాబు?

సరే, పెళ్ళి జరిగిపోయింది. ఉన్న అప్పుకి మరో రెండు వేలు జతపడ్డాయి, కట్నం డబ్బు ఖర్చు కాగా! మిగిలిందల్లా పెళ్ళి ఘనంగా చేశాడన్న పేరు!



జల విహారం
చిత్రం— టి. రాజశేఖర సుబ్రహ్మణ్యం
( పాణ్యం )

మూడు నెలలన్నా గడవకుండానే కాపురం పెట్టించేశారు.

అరే! చాలా ఆలస్యమైపోయిందే! ఇక పోదాం పద, పద్మ ఎదురుచూస్తూ ఉంటుంది!" వాచీ చూస్తూ అన్నాడు.

ఎనిమిదిన్నర!

ఇక తప్పదు. బయలుదేరాం. ట్రాఫిక్ మా ప్రయాణం సాగలేదు. షాపులూ, ఆఫీసులూ, రెస్టారెంట్లూ, సినిమాహాళ్ళూ.

ఇల్లు చేరాం. ఎదురుచూస్తోంది పద్మ.

కాళ్ళు కడుక్కుని, భోజనాలకి కూర్చున్నాం.

భోజనాలు కావటంతోనే, "దాబా మీదకు పోదాం. ఇక్కడ భరించలేం!" అన్నాడు మధు. అప్పటికే మూడు పక్కలూ పరిచి సిద్ధంగా ఉన్నాయి.

"ఊఁ ... దాబా అంతా మీరే వాడుకుంటూ ఉంటారేమో?" కలియజూస్తూ అడిగాను. "మా పక్కింటి వాళ్ళు ఊరెళ్ళారులే, అదే ఈ వైభోగానికి కారణం!" నవ్వాడు వాడు.

పిట్టగోడ దగ్గరగా నిలబడి చుట్టూ పరికిస్తున్నాను.

ఇంతలో తానూ వచ్చింది పద్మ.

"వచ్చావా? పనంతా అయిపోయిందా!" అడుగుతున్నాడు మధు.

"ఆహా! ... అన్నట్టు, ఎంతవరకు వచ్చింది మా ట్యాంక్ బండ్ పురాణం?"

ఉలిక్కిపడ్డాను ఆ మాటలు వింటూనే. మధు చిరునవ్వు నవ్వాడు.

"కంగారు పడకోయ్! మా ఆవిడకి తెలుసు, మనం ట్యాంక్‌బండ్ మీద చేసిన కాలక్షేపమేమిటో!

నువ్వు కలకత్తానించి వస్తున్నావని రాసినప్పుడే చెప్పాను ఆవిడతో— నువ్వు తప్పక మా నాన్నని కలుసుకునే వస్తావనీ, వచ్చి మమ్మల్ని నిలదీస్తావనీ! తియ్యాలనే మా కోరిక కూడా! ఆ అవకాశంకోసమే ఇద్దరం ఎదురుచూస్తున్నాం — అసలు జరిగిందంతా నీతో మనసు విప్పి చెప్పుకుని, మా బరువులు దింపుకోవాలని!"

నిజంగా ఆశ్చర్యపోయాను నేను!

"నిజంగానా?"

"అవున్రా! ఎవ రెన్ని విధాల అడిగినా మేం నోరు విప్పలేదు. కానీ, నువ్వు అడక్కపోయినా, నీకు చెప్పుకోవాలనే నిశ్చయించుకున్నాం."

"అవునండీ! ముఖాముఖీ ఎరగక పోయినా, రచయితగా మీరు నాకు సుపరిచితులే! మనస్తత్వాన్ని మీరు మలిచే తీరు చూస్తుంటే, మీరు మమ్మల్ని తేలిగ్గా అర్థం చేసుకోగల రనిపించింది."

"పెళ్ళి కాపురానికి వచ్చేదాకా చెప్పాను, పద్మా! ఆ తర్వాతేం జరిగిందో, అది నీ వల్లనే కదా! అందుకే నువ్వే చెప్పు."

"బాగుంది! ఇదేదో కథలా చెబుతున్నారా ఏమిటి?"

"కథలా చెప్పటం నాకేం చేతనవును? అలాంటి దేదన్నా చెప్పుకుంటే, రచయిత గనక పొరుబుటి వాడే చెప్పుకోవాలి!"

నాకు నిజంగా సిగ్గేసింది. నేను వాళ్ళిద్దర్నీ ఏ సంగతీ తెలియకముందే, తెలుసుకునే ప్రయత్నమైనా చేయకుండా అనుమానించాను! కానీ, వాళ్ళిద్దరికీ నాపై ఎంత గురి!

"క్షమించమ్మా, నేనెంతో అపోహ పడ్డాను ..." మెల్లగా అన్నాను.

"భలేవారే! విషయం తెలియక ముందు ఎవరైనా అంతే! మా రింకా నయం. ఇదే మా ఊర్నించి వచ్చిన ఎవరైనా సరే, ఆయన్ని ఏవేవో మందలించి, నా వైపు విసురు చూపులు ప్రసరించి వెళ్ళిపోయేవాళ్ళే గాని, ఇదేమిటని అడిగిన వాళ్ళైనా లేరు! వాళ్ళ దృష్టిలో మా కథలు చెప్పుకోదగ్గ జస్టిఫికేషనే లేదు!

నే చెపుతా వినండి."

"చెప్పమ్మా! లోకులం, మాకు చెప్పుడు మాటలు వినే చెవులే తప్ప, నిజాన్ని చూసే కళ్ళుండవుగా!" వ్యర్థంగా నవ్వాను.

"ఫర్వాలేదండీ! ప్రతి నిజాన్నీ ప్రత్యక్షంగా చూడటం పడదు. కానీ, విన్న తర్వాతయినా అర్థం చేసుకోవటం గూడా అందరూ చేయలేని పని!

నేను కాపురానికి వచ్చాను. అయిదు వందల జీతగాడి భార్యని! హైదరాబాద్ సాగరంలో వేరింటి కాపురం! నా ఆశలకూ, ఊహలకూ హద్దుల్లేవు!

మొదటి నెల జీతం వచ్చింది. ఎన్నో ప్లానులు వేసుకుంటున్నాను నేను — మనసులోనే!

హఠాత్తుగా రెండు వందలు ఇంటికి పంపుతున్నా నన్నా రాయన.

నా కర్థం కాలేదు.

'అదేమిటండీ? మూడొందలు మన కేం చాలుతుంది? అయినా, మీ కో ఎకరం పొల ముంది. మీ నాన్నగారి సంపాదనా కాస్తో కూస్తో ఉంది. ఇంకా మీరు రెండు వందలు పంపాలా?' అడిగాను.

'నీకు తెలియదు, పద్మా! నాకు అయిదు వేలదాకా అప్పులున్నాయి. అవి తీరాలి ముందు. అందాకా పంపక తప్పదు' అన్నా రాయన.

అన్నాక, ఆ అప్పు లెందు కయిందీ తీరికగా వివరించారు.

నాకు మతిపోయింది — అప్పులయి నందుకు కాదు, అవింకా సగం కూడా తీరకపోయినందుకు.

అర్థమైపోయింది — వాళ్ళ నాన్న గారికి బాధల్నే తప్ప, బాధ్యతల్ని భరించటం తెలియదని!

చాలా మంది మధ్యతరగతి కుటుంబీకు లంతే!

వచ్చింది వచ్చినట్టు తినటమే తప్ప, పెరుగుతున్న గోతుల్ని పూడ్చటం గురించి యోచించరు!

తను అప్పుల్ని కొడుకులకి పంచిందే నిద్రపట్టదు వాళ్ళకి. ఆ కొడుకులు తమ పుత్రులకి, వాళ్ళు మళ్ళీ తమ కుమారరత్నాలకి ...

ఈ అంకెలకి విరామమూ లేదు, ఈ జీవితాలకి విముక్తి లేదు!

తెలిసీ అదే వలయంలో నా కుటుంబాన్ని గిరికీలు కొట్టించటానికి నేను సమ్మతించలేను!

అదే ఆయనకి నచ్చచెప్పటానికి పూనుకున్నాను.

'ఏమండీ, మీరు మళ్ళీ పంపటం మొదలు పెట్టారు. బాగానే ఉంది. కానీ, ఇవి ఆయన అప్పు తీరుస్తారని నమ్మక మేమిటి?'

'బాగానే ఉంది. ఆయన్ని నమ్మక మరెవర్ని నమ్మాలి?' విసుగ్గా అన్నా రాయన.

'అలా కాదండీ. ఆయన మళ్ళీ ఏ దుబారా ఖర్చులో చేస్తే ...'

'వాట్ డు యు మీన్? ఆయన కామాత్రం తెలియదా?' వాళ్ళ నాన్న ననే సరికి, ఉన్న మాటైనా ఆయనకి కోపం ముంచుకొచ్చింది.

నెమ్మదిగా చెప్పసాగాను: 'మీ నాన్నకి తెలియదని కాదు; ఆయన కేవో అవసరాలు తగలచ్చు.

కానీ, మీరు ... మీ భవిష్యత్తు గూడా ఆలోచించండి.

ఉద్యోగంలో చేరి ఏణ్ణర్ధం కావస్తోంది. ఏం సాధించారు?

కోపం తెచ్చుకోకండి — ఇలా ఏళ్ళు గడిచిపోతుంటే, అప్పు పెరిగి కొండం తయితే, అప్పుల వాళ్ళు మీ ఇంటి



వాల్గంటి

చిత్రం— వై. బాలయ్య (సిద్ధిపేట)

మీదికి దావా తెస్తే — నలుగురూ మా నాన్న నంటారా, మిమ్మల్నంటారా?

కొడుకు ప్రయోజకుడయ్యా, తండ్రిని వీధుల పాలు చేశాడని మిమ్మల్ని ఆడిపోసుకుంటారా, లేక తండ్రి చేతకాని తనంతో అప్పులపా లయ్యాడన్న నిజాన్ని అంగీకరిస్తారా?

చెప్పండి. బాగా ఆలోచించుకొని చెప్పండి.'

వ్యవధి నిస్తూ ఉపన్యసించి లేచి పోయాను.

ఆ సాయంత్రం ఆఫీసు నుంచి తిరిగి వచ్చి, అయన [illegible] ఖాళీ మనియార్డరు ఫారం చూసి [illegible].

ఆ రాత్రి తిరిగి ఆయనే కదిలించారు.

'[illegible] బాగానే ఉంది. మరి ఏం చేద్దామంటావు? నేను డబ్బు పంపకపోతే వాళ్ళు ఇబ్బంది పడరూ?'

'ఏదైనా తార్కికంగా తప్పదు. అయినా, చూడండి. మీరు డబ్బు పంపేది అప్పు తీర్చటానికా, వాళ్ళు ఖర్చు చేసుకోవటానికా? మనం [illegible] వందలతో [illegible] ఇబ్బంది పడక సుఖపడిపోతారా?

తప్పదు కొన్నాళ్ళు, మరి! క్రమంగా ఋణపడి బాధల్లో చిక్కుకున్న వున్నా, కొద్ది రోజులు కష్టపడితే గాని విముక్తి లభించటం వీలుపడదు.'


అదృష్టవశాత్తు నా వాదన ఆయనకి నచ్చింది.

'అయితే, ఇప్పుడేం చేద్దామంటావు?' సాలోచనగా అడిగారు. ఆలోచించి పెట్టుకున్న పథకం చెప్పేశాను.

'ఈ నెలనించీ మీరే ఆ రెండు వందలూ ఏ రికరింగ్ డిపాజిట్‌లోనో వెయ్యండి. రెండేళ్ళపాటు అలా చేస్తే ఆ అప్పూ తీరిపోతుంది. మన బరువూ బాధ్యతలూ తీరిపోతాయి.'

'మరి నాన్న కిదంతా తెలియదు! కోడలు రాగానే డబ్బు ఆగిపోయిందని నిందలు వేస్తారు! అది వాణ్ణి వలలో వేసుకుందనీ అంటారే! ...'

'ఏం ఫరవాలేదు. అననీయండి. నిజం నిలకడమీద తేలుతుంది. అయినా, మనం చేసేది తప్పు కాదని మనకి తెలిసినన్నాళ్ళూ ఇతరుల మాటల్ని లక్ష్యపెట్టక్కర్లేదండీ. అప్పుడే జీవితంలో ఏ విజయమైనా సాధించగలిగేది.'



స్తంభ సౌందర్యం
ఫోటో— పి. ఎస్. వరప్రసాదరావు
(గుంటూరు—2)

ఆయన ఇంకా ఇబ్బందిగా కదిలారు.

'ఏమి ... ఇలా చేస్తున్నానని నాన్నకి తెలిస్తే ...'

నాకు నవ్వాలో, ఏడవాలో తెలియలేదు! పిచ్చి కుదిరింది, రోకలి తలకు చుట్టమన్నాట్ట ఎవడో!

'నా మొహమల్లే ఉంది! సామంత్ సింగ్ లాంటి వానికి ఛీఛీ శరణ్యమండీ!

మీరు బాంకులో దాస్తున్నారంటే ఇంకా నమ్మకం లేదని ఆయనకి కోపం రాదూ? పైగా, ఇప్పుడు డబ్బు కూడా వేస్తున్నారని చెప్తే, ఆయనకి రేపే ఊరాలు వచ్చి కూర్చుంటాయి!

అందుకే, ఈ రెండేళ్ళు వచ్చేలా ఖర్చుపెట్టినా బాధపడద్దు మరి! ఆ ఉపకారమైనా వాళ్ళు మనం చేసిన మంచి పనిని గుర్తించలేరు!'

'అపచారం! నిజమే' తల ఊపారాయన. 'మరి! మొదట ఆ డబ్బు అప్పు ఇచ్చేస్తే డైరెక్టుగా?'

'వద్దొద్దు. మీ నాన్నగారి అహాని కది దెబ్బ!

చూశావా, అన్యాయం చేశాడు నాతో ఈ ఆనందం ఇచ్చే నాడు లేకపోయిం దని ఆయన మరింత బాధపడతారు.

అంతకన్న ఒక్క రెండేళ్ళు కళ్ళు మూసుకుని, ఆ తరవాత వచ్చి అయిదు వేలూ ఇచ్చినట్టే ఉన్న ఉపాహాలూ తొలగిపోతయి!' అన్నాను.

నా అదృష్టం బాగుందండీ! ఆయన నన్ను పిచ్చిగా అర్థం చేసుకుని అదే మాట మీద నిలబడ్డారు. ఆ నాటినుంచి ఇప్పటి దాకా ఎన్ని కష్టాలు పడి ఉంటూనే, డిపాజిట్ కట్టడం మాత్రం మానలేదు." ఆగిం దామె.

"ఎంత ఇబ్బందిగా ఉన్నా ఆ మూడు వందల్లోనే సర్దుకుంటున్నాం. మా ఇంట్లో, ఈ ఉపవాసాలూ చూస్తే మీ కష్టం కాకపోయుంటే!" ఆమె వైపు చూస్తూ నాతో అన్నాడు మధు.

"ఎంత మాట! ఇంకా అష్టం చేసేలే ఎంత మూర్ఖుణ్ణి కాదులేరా!" సిగ్గుగా అన్నాను.

"ఎందుకేరా! పెళ్ళాన్ని దాటిపోయిన్నా ఇంటికి వెళ్ళలేదు నేను!

పెళ్ళిచేసుకుంటున్నప్పుడు, సమం తెలియని, వాళ్ళ నిష్ఠూరాలతో మనస్సుని నొప్పించాలి. అదలా ఉంచి, పెళ్ళివాళ్ళందరి కొత్త కోడలంటారు, పేరంటాలంటారు — మళ్ళీ వందలు తగలేస్తారు. పైగా మాకూ ఖాళ్ళలూ, అవి ఇవి వందల్లో ఖర్చు చేయవలసి ఉంటుంది. అందుకే ఇలా ప్రయాణాలే పెట్టుకోలేదు రెండేళ్ళ దాకా!

ఇంట్లో చెప్పినా వాళ్ళ కర్థంకావు. పైగా, 'వాడి పెళ్ళాం వచ్చిందిలే! మాకే సుద్దులు చెబుతున్నారు' అంటారు!

పది రోజుల కోసారి ఉత్తరం రాస్తూనే ఉన్నా. ఈ మధ్య ఉత్తరాలు రాయడం లేదు. పైగా, ఉంటున్న ఊరి చెడితాకంబరా వాళ్ళు మమ్మల్ని క్షమించలేరు. ధైర్యం వచ్చింది! ఏమంటావు?"

'వీడు చెడిపోయాడు, బాబా, పెళ్ళాం కొంగున బందీ అయిపోయాడు' అన్నారు వాళ్ళ నాన్న! ఇలాంటి భర్తల కొంగున బందీ అయితేమాత్రం ఏం?

'అర్థంకాడు పిల్లలు గాని ...' అంది నా వ్యక్తుల్ని! పెద్దలు పరువా, తెలిసి తెప్పించుకోకుండా కళ్ళు మూసుకుని ప్రవర్తించటం సమంజసమా?

ఏదేమైనా, నిజంగా వాడు ఆమె మాటల్ని విని చెడినా, ఆ చెడు వాడి మంచికే అనిపించింది నాకు! అలా చెడిపోయిలే, వాడు చెడి బాగున్నాడు!

"వసీరా, వ్యర్థం చేస్తున్నా ఫర్వాలేదు. దూరాలోచన ఉన్న మీ మార్గాదర్శకతే ముఖ్యం అంతకన్న! మిమ్మ ల్నెలా అభినందించాలో నాకు అర్థం కావటం లేదు!

ఇలాంటి మధ్యతరగతి భేషజాలలో, పాతకాలపు శాస్త్రాలలో ఎన్ని సంసారాలో నరకం చూస్తున్నాయి! నిజానికి ఎందరో ఈ మూఢనమ్మకాల సంకెళ్ళతో తమని తామే బంధించుకుని, ఆదినిష్ఠూరాలూ, అన్యనిష్ఠూరాలూ కూడా భరిస్తూ జీవితాలు బలి చేసుకుంటున్నారు!

అలాంటిది మీరు సరియైన నిర్ణయం తీసుకుని, అదిగోనే ఆ సంకెళ్ళ నుండి బయటపడి, తోటివారికి మార్గదర్శకులుగా మెలగటం నాకు చాలా ఆనందంగా ఉందిరా!"

"అసలంగా పెద్ద పెద్ద మాటలు వాడి నోరు మున్నగు అందుకే మెచ్చుకున్నాగా!" మధు నవ్వుతూ అంగి అన్నాడు.

"భలేవారమ్మా! సమం చెబుతున్నా — నువ్వే గనక మా వాడికి అర్ధాంగివి కాక పోయినట్లైతే వీడు తప్పకుండా వాళ్ళ నాన్నకి వంతపాడి, ఆనక వాళ్ళ ఇల్లు వేలం పాడేవాడు! అంతటి ఆపదనుంచి వాణ్ణి రక్షించిన నువ్వు, వాడికి అర్ధాంగివి కాదమ్మా, వాడి పాలిటి దేవతవి!"

"ఏమీ లేదండీ! నేను దేవతనూ కాను, ఎవరినీ కాను. కేవలం నా సంసార సౌఖ్యం కోసం స్వక్రమంగా ప్లాన్లు వేసుకుంటున్న స్వార్థపరురాలినైన మామూలు మనిషిని- అంతే!

ఎందుమాత్రం ఇలా ప్రవర్తించరు, కాస్త సరిగ్గా ఆలోచిస్తే?" ఆమె అంది.

మధుసూదనం అదృష్టానికి నా మనసు ఉప్పొంగింది.

"ఏమైనా, నిన్ను అభినందించి తీరాలిరా!" అన్నాను.

చిరునవ్వు నవ్వారు ఇద్దరూ. ఎంతో హాయిగా ఉందా నవ్వు! నా మనసూ విప్పారింది — నా స్నేహితుడింకా నా స్నేహితుడుగానే మిగిలినందుకు.

కొబ్బరాకుల చాటునుండి వడివెళ్తున్న చంద్రుడు చలువవెల్లు కురిపిస్తూ మురిపిస్తున్నాడు!

*